ప్రజాశక్తి

గురువారం 7 డిసెంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



పునరావాస కేంద్రంలో బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

తుపాను బాధితులను ఆదుకోవాలి

పునరావాస కేంద్రం సందర్శించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో మౌచింగ్ తుపాన్ వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని సిపిఎం ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. తుపాన్ కారణంగా గాంధీనగర్‌లోని సత్యసాయి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉంటున్న బాధితులను సిపిఎం ప్రతినిధి బృందం బుధవారం పరామర్శించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ తుపాన్ వల్ల నగరంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షం నీరు చేరిందని తెలిపారు. గాంధీనగర్ దగ్గర గంగిరెద్దు కుటుంబాల ఇళ్ల చుట్టూ నీరు చేరినందున వారిని పునరాస కేంద్రానికి చేర్చారని, వారికి అన్ని సౌకర్యాలూ కల్పించాలని డిమాండ్ చేశారు. నీళ్లను బయటకు పంపే మార్గం చేయాలని కోరారు. నగరంలో తుపాన్ వలన కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, నీళ్లు ఇళ్లలోకి చేరి పునరావాస శిబిరాలకు వచ్చిన బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.2500 డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ ▶ 2లో

ధాన్యం కొనడానికి ఎవరూ రాలేదు..

- కళ్ల ముందే పంట నీటిపాలైంది..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎదుట రైతుల ఆవేదన
- పంట నీటి పాలవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- రంగుతో పనిలేకుండా వరిని మద్దతు ధరకు కొనాలి
- రైతులతో కలిసి తడిసిన ధాన్యాన్ని వడగట్టిన వివిఎస్ఆర్



రైతులతో కలిసి తడిసిన ధాన్యాన్ని వడగడుతున్న వి.శ్రీనివాసరావు



రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు, కొల్లూరు

'భారీ వర్షాలకి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున కాలువల్లో తూటి కాడ బాగా పెరగడంతో వరి పొలాల్లో నీరు బయటకు పోక పొలాలు మునిగిపోయాయి.. ఈ విధంగా రెండు రోజులు నీరుంటే మొలకలు వచ్చి ధాన్యం పూర్తిగా దెబ్బతింటుంది.. ధాన్యాన్ని కొనడానికి ఇంతవరకు ఎవరూ రాలేదు.. నూర్చిన ధాన్యాన్ని పట్టలు కప్పుకొని ఉండవలసి వచ్చింది. కళ్ల ముందే పంట నీటిపాలైంది..' అని రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తుపాను నేపథ్యంలో భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలను వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు మండలంలోని చిలుమూరు, అనంతవరం, దోనేపూడిలో, భట్టిప్రోలు మండలంలో సిపిఎం బందం పరిశీలించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు రైతులతో మాట్లాడి.. సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సరైన మురుగునీటిపారుదల సౌకర్యం లేకపోవడంతో వేలాది ఎకరాల్లో వరి పంట చేతికందే సమయానికి నీటిపాలైందన్నారు. దీనికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టి నీటిపారుదల మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుర్రపు డెక్క, తూటి కాడ తొలగించి రైతులను ఆదుకోవాలని కోరారు. గత పది రోజులుగా తుపాను వస్తున్నట్లుగా వాతావరణ శాఖ ముందే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వానికి తెలిసి కూడా ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో 50 శాతానికి పైగా వరి కోతలు కోసి కొంతమంది ధాన్యాన్ని గుట్టలు పోశారని, చేలోనే తడిచిపోవడంతో నానాఅవస్థలు పడుతున్నారని చెప్పారు. కొన్ని చోట్ల నిలువు మీద ఉన్న పైరు కూడా నేల వాలిపోయి.. నీరు పారుతోందని, దీని వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటను ప్రభుత్వం రంగుతో పని లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, చట్ట ప్రకారం కౌలుదారులుగా గుర్తింపు కార్డులు అందించి.. వారిని ప్రత్యేకంగా ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరాకు రూ.20 వేలు అందించాలని ▶ 2లో

నల్లమడ వాగుకు గండ్లు

- ప్రమాద స్థాయిని మించి వరద
- గండ్లు పూడ్చే పనిలో అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-బాపట్ల

తుఫాను ప్రభావంతో నల్లమడ ఎగువ ప్రాంతంలో ఎడతెరిపి లేని వర్షాలకు వరదనీటి ఉధతి పెరిగింది. నల్లమడ వాగుకు రెండు చోట్ల బుధవారం గండ్లు పడ్డాయి. జిల్లెళ్ళమూడి బ్రిడ్జి వద్ద పిటి ఛానల్‌కు మధ్య, నల్లమడ వాగు కట్ట మట్టిని గతంలో తొలగించడంతో మరింత బలహీన పడి అక్కడ గండి పడే అవకాశాలు ఉన్న దష్ట్యా రూరల్ సీఐ వేణుగోపాలరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గవిని కష్ణమూర్తి పర్యవేక్షణలో ఇసుక బస్తాలతో వరద నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. చెరువు జమ్ములపాలెం, శివారు చెరువు ఉప్పరపాలెం సమీపంలో నల్లమడ డ్రెయిన్ మలుపు వద్ద గండిపడటంతో వరదనీరు సాగునీటి కాలువైన పీటి ఛానల్‌లోకి ప్రవహిస్తోంది. గండిపడిన ప్రాంతంలో అడ్డుకట్ట వేసేందుకు పోలీసు, రెవెన్యూ అధికారులు జెసిబితో విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఇదే గండికి మరో వంద మీటర్ల దూరంలో మరో గండి పడింది. రెండో గండిని పూడ్చేందుకు జెసిబి సైతం అక్కడికి చేరుకునే పరిస్థితి కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు. పోలీస్ అధికారులు తప్ప సాయంత్రం వరకు గండ్లు పడిన ప్రాంతాలకు అధికారులు ఎవ్వరూ రాలేదని రైతులు చెబుతున్నారు. డ్రైనేజీ శాఖకు చెందిన అధికారులు ఏఈ తప్ప మరెవరూ కనిపించలేదు. డ్రైనేజీ ఏఈ భరద్వాజ నల్లమడ వాగుకు పడిన గండ్లు పూర్చేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని విలేకరులు వివరణ కోరారు. డిఈ స్థాయి అధికారి తప్ప తాము ఏం చేస్తున్నామని చెప్పే అధికారం లేదని తెలిపారు. వరద ఉధతి పెరిగితే నల్లమడ వాగుకు మరికొన్ని చోట్ల గండ్లు పడే అవకాశం ఉందని ▶ 2లో



గండి పడిన దృశ్యం

పొగాకు రైతులకు

కోలుకోలేని దెబ్బ

- భారీ వర్షాలకు వడలిపోయిన తోటలు
- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పార్టీల నేతలు



దెబ్బతిన్న పొగాకును పరిశీలిస్తున్న జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తుపాను భారీనష్టాన్ని మిగిల్చింది. పొగాకు రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. వర్షాలు తగ్గిన మరుసటి రోజునే పొగాకు తోటలు వాలిపోయాయి. నేలకొరిగాయి. అంటే ఎందుకు పనికిరాకుండా పోయినట్లే.. మరో రెండు రోజులు ఎండలు కాస్తే ఉరకేసి పోతాయి. పీకేయడమేనంటున్నారు. వారం క్రితం నాటిన మొక్కలు నీటిలో మునిగి కుళ్లిపోయాయి. అన్ని పంటల కన్నా పొగాకుకే ఎక్కువ నష్టం జరిగింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. 15 నుంచి 40 రోజులు తోటలు నిలువునా వర్షాలకు దెబ్బతిని పోయాయి. అనేక చోట్ల నీటమునిగాయి. ఇంకా తోటలు నీళ్లలోనే ఉన్నాయి. ఒంగోలు, టంగుటూరు, నాగులుప్పలపాడు, కొండపి మండలాల్లో పొగాకు తోటలు బాగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాలను బట్టే 20,499 ఎకరాల్లో పొగాకు తోటలు నీటమునిగాయి. ఇవన్నీ చేజారినట్లే.. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకూ పెట్టారు. ఇదంతా వృధా అయినట్లే.. ఒంగోలు మండలం కరవది, ఉలిచి, బొద్దు లూరివారిపాలెం గ్రామాల్లో తోటలన్నీ ముని గాయి. రెండు, మూడు రోజుల్లో కొట్టుడుకు వచ్చిన తోటలు నిలువునా చేజారాయి. రైతులు విలవిలలాడుతున్నారు. మిగతా పంటలు కూడా దెబ్బతిన్నాయి. వరి పొలాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో మొత్తం ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించి 56,880 ఎకరాలలో నష్టం జరిగిందని జెడిఎ శ్రీనివాసరావు తెలిపారు. పొగాకు 23,650 ఎకరాలు, మినుము 5972 ఎకరాలు, శనగ 11,460 ఎకరాలలో నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు, వివిధ రాజకీయ పార్టీల నేతలు నీటమునిగిన పంట పొలాలను సందర్శించి నష్టాలను పరిశీలిస్తున్నారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు మండలంలో ఉలిచి, బొద్దులూరివారి పాలెం వద్ద పొగాకు తోటలను ట్రాక్టర్‌పై వెళ్లి పరిశీలించారు. కొండపి ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తదితరులు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వరద ఉధృతికి కారంచేడు విలవిల

- నీట మునిగిన వేలాది ఎకరాల పంట
- వరద ఉధృతికి కాలువలకు గండ్లు
- పలు గ్రామాలకు రాకపోకల బంద్



కారంచేడు వద్ద పంట పొలాలను ముంచిన వరద నీరు

ప్రజాశక్తి-కారంచేడు

తుఫాన్ వల్ల ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి కారంచేడు రైతులు విలవిల్లాడుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి పర్చూరు వాగుకు వరద ఉధృతంగా రావడంతో వాగులకు గండ్లు పడి వరద నీరు పంట పొలాలపైకి మళ్లింది. కారంచేడు, స్వర్ణ ప్రాంతాల్లో వేలాది ఎకరాలు నీట మునిగి.. సముద్రాన్ని తలపిస్తోంది. పర్చూరు వాగుకు కారంచేడుకు సమీపంలో దక్షిణం వైపు ఉన్న కప్పలవాగు, మొండివాగులకు మంగళవారం రాత్రి వరద ఉధతి పెరిగి గండ్లు పడటంతో కారంచేడు, స్వర్ణ, తిమిడితపాడు, ఆదిపూడి ప్రాంతాల్లో వరి, మిర్చి, పొగాకు, శనగ పంటలు నీట మునిగిపోయాయి. దీంతో రైతులు ఏమి చేయాలో పాలుపోక ▶ 2లో

ధాన్యం కొనడానికి ఎవరూ రాలేదు..

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. ముందుగా కొల్లూరు మండలం అనంతవరం గ్రామంలో రైతులను కలిసి వారితో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో మోకాటి లోతు నీటిలో దిగి రైతులను కలిసి దెబ్బతిన్న మునిగిపోయిన వరి పంట పొలాన్ని పరిశీలించారు. పొలానికి పక్కనే ఉన్న మురుగు కాలువ పూర్తిగా నిండిపోవడం వల్ల ఈ నీరు మరో వారం రోజుల వరకు కూడా బయటకు వెళ్లే పరిస్థితి లేదని రైతులు శ్రీనివాసరావుకు వివరించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిస్థితిని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి రైతులకు పరిహారం అందే వరకు పోరాడాలని, సిపిఎం అండగా ఉంటుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.

జగనన్న కాలనీల్లో పడవలు ఏర్పాటు చేస్తే మంచిది కదా!

కనీస వసతులు లేని జగనన్న కాలనీలో లబ్ధిదారులు వర్షాలకు బయటకు వచ్చే మార్గం లేక నానాఅవస్థలు పడుతున్నారని, రహదారిపై మోకాలి లోతు నీరు నిల్వ ఉందని, ప్రభుత్వమే పడవలు కూడా ఏర్పాటు చేస్తే వారికి కొంతమేర సౌకర్యం కలుగుతుందేమో ఆలోచించాలని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. జగనన్న కాలనీలో ఆయన పరిశీలించి.. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలో ఉండి సమీక్షలు చేయటం కాదని, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో బయటికి వచ్చి పరిశీలిస్తే అర్థమవుతుందని సూచించారు. అనంతరం భట్టిప్రోలు మండలం అక్కివారిపాలెం గ్రామంలో పంట పొలాలను పరిశీలించి.. కౌలు రైతులతో ముచ్చటించారు. కౌలు రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం అండగా నిలవాలని సూచించారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాల్లో దెబ్బతిన్న మినుము వాణిజ్య పంటలను పరిశీలించారు. వర్షంతో పాటు వీచిన ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించి ఆయన రైతులతో మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. దెబ్బతిన్న వరి పంటతో పాటు లంక గ్రామాల్లో సాగు చేసి నష్టపోయిన వాణిజ్య పంటలకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అందుబాటులో ఉన్నప్పటికీ రైతులను ఆదుకునేందుకు తగిన సహాయ సహకారాలు అందించడంలో విఫలమైందన్నారు. వర్షం వస్తుందని తెలిసినప్పటికీ ముందుగా పట్టలు కూడా సరఫరా చేయలేని ప్రభుత్వం ఇప్పటికైనా రైతులను పూర్తిగా ఆదుకోవాలని కోరారు. మద్దతు ధర కంటే అదనంగా ధర కల్పించాలని, బోనస్ కూడా కలిపి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి, బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, డివిజన్ నాయకులు బి.అగస్టీన్, సుబ్బారావు, జి.సుధాకర్, మురుగుడు సత్యనారాయణ, నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, దీపాల సత్యనారాయణ, పి నాగమల్లేశ్వరరావు, పి మనోజ్, నాగమల్లి బోసు తదితరులు పాల్గొన్నారు.

నల్లమడ వాగుకు గండ్లు

(మొదటిపేజీ తరువాయి)

రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లమడ వాగు డిజైన్ చేసిన దానికంటే వరద స్థాయి పెరిగిందని అధికారులు చెబుతున్నారు. డ్రైనేజీ అధికారుల పాపం రైతులకు శాపం అయిందని రైతుల ఆరోపిస్తున్నారు. నల్లమడ డ్రెయిన్ కట్టలు మట్టిని తరలిస్తున్నా ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడమే ఈ దుస్థితికి కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. వరద ఉధతి పెరిగి నల్లమడ వాగు కట్టలు తెంచుకుంటే పంటతోపాటు మూలపాలెం గ్రామానికి ముప్పు పట్టిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నల్లమడ వాగు కట్టలు తెంచుకున్న ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికపై మరమ్మత్తులు చేపట్టి వేలాది ఎకరాల్లో వరి పంటను కాపాడాలని కోరుతున్నారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

టిడిపి హయాంలోనే మూల గుంటపాడు పంచాయతీ అభివద్ధి చెందినట్లు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మూల గుంటపాడులో బాబు ష్యూరిటీ,భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, చీమకుర్తి కష్ణ , కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, షేక్ సనావుల్లా , వెంకటేశ్వర్లు, పొనుగోటి కొండయ్య, షేక్ యస్‌థాని, షేక్ సందాని బాషా తదితరలు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

కనిగిరి : మండల పరిధిలోని ఏరువారిపల్లి గ్రామంలో సర్పంచి దమ్ము వెంకటయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం సర్పంచి వెంకటయ్య కుమారుడు పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, పూర్వ ఎంఇఒ వీరంరెడ్డి నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్ ఆటో జగన్, మురళీ,వాలంటీర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పిసిపల్లి : స్థానిక భవితా కేంద్రంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించే సదుపాయాల గురించి వివరించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు జి.సంజీవి, ఆర్.శ్రీనివాసులు, ఐఇపిఆర్ పి.నాగేశ్వరరావు, హరిబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి.సుజాత, డి.సుబ్బారాయుడు, కె.గురవారెడ్డి పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు

శింగరాయకొండ : మండల పరిధిలోని కలికివాయ, ఊళ్లపాలెం పల్లె పాలెం గ్రామాల్లో తుపాను సహాయక పశు వైద్య శిబిరాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 200 పశువులకు గొంతువాపు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబిరాణి మాట్లాడుతూ తుపాను తర్వాత పశువులకు అంటు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేయించాల్సిన టీకాల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు హజరత్,ర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాను బాధితులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ నగరంలో తుపాన్ వల్ల చెట్లు ఇళ్ల మీద పడి ఇళ్లు ధ్వంసం అయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఖాళీ స్థలాలలో నీరు చేరి దోమల ఉత్పత్తి పెరుగుతుందని, వర్షపు నీటిని శుభ్రం చేయాలని కోరారు. చిన్న వర్షానికి ఒంగోలులో రోడ్లు మునిగిపోయే పరిస్థితి ఉందని, అందుకనే కాల్వలను శుభ్రం చేసి వర్షపు నీరు కాలువలలోకి పోయే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. శివారు కాలనీలలో రోడ్ల మీద ఉన్న నీటిని వెంటనే తొలగించాలని కోరారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, నగర కమిటి సభ్యులు ఎస్‌డి హుస్సేన్, టి మహేష్, తదితరులు ఉన్నారు.

వరద ఉధృతికి కారంచేడు విలవిల

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనలో ఉన్నారు. కారంచేడు, స్వర్ణ ప్రధాన రహదారిపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. స్వర్ణ, తిమ్మిడితపాడు మధ్యలో ఉన్న కాలువపై కల్వర్టు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కారంచేడు, ఆదిపూడి ప్రధాన రహదారి నాలుగు కిలోమీటర్ల మేర పూర్తిగా నీట మునిగింది. ఆ గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధతిని తెలుసుకున్న చీరాల ఆర్డీఒ సరోజిని, ఇరిగేషన్ ఈఈ మురళీకష్ణ, తహశీల్దారు వెంకటరత్నం, ఎంపీడీఒ లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు బుధవారం కాలువలపై పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూటి కాడలను వెంటనే తొలగించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మట్టి తవ్వకాల వల్లే గండ్లు: ఏలూరి

పర్చూరు వాగులో అక్రమ మట్టి తవ్వకాలు విపరీతంగా చేయడం వలన గండ్లు పడి పంట పొలాలు నీట మునిగాయని ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ఆరోపించారు. కారంచేడు ప్రాంతంలో నీట మునిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు : కమిషనర్



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఒంగోలు సబర్బన్ : మిచౌంగ్ తుపాను కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలలో చేరిన వర్షపునీటిని బయటకు పంపి, పారిశుధ్యాన్ని మెరుగు పరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు.తుపాను కారణంగా వర్షం నీరు నిలిచిన కాలనీలు, నీటి పారుదల లేనిడ్రెయినేజీలను బుధవారం పరిశీలించారు. అనంతరం పద్మాలయ బేకరి వద్ద కాలువలో చేపట్టిన పూడిక తీత పనులను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ కాలనీ, గోపాలనగర్, శ్రీనివాస మహల్ ప్రాంతంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. చేశారు.

పురుగుల నివారణకు 'అజ్ఞాస్త్రం'

కొత్తపట్నం : ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయం ఇన్‌ఛార్జి ఇందిర తెలిపారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో పురుగుల నివారణ కోసం బుధవారం అజ్ఞాస్త్రం తయారు చేశారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ అజ్ఞాస్త్రం వల్ల శనగ, వరి, ఇతర పంటలలో పురుగులను నివారించవచ్చునని తెలిపారు. రైతులందరికీ కషాయాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ మోహనరెడ్డి, విఎఎ నాగలక్ష్మి, ఎల్1 ఇందిర, ఐసిఆర్‌పిలు అరుణ, మాధురి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టులో, ఒంగోలు
IA NO 85/2022 OS NO 14/2023

పూలకందం బద్దిరెడ్డి ...పిటిషనర్
మరియు
పఠాన్ బాబూ ఖాన్ వగైరాలు ...రెస్పాండెంట్స్

To
పఠాన్ మస్తాన్ బి భర్త బాబూ ఖాన్
పఠాన్ ఖాదర్ బి భర్త లేట్ మౌలాలి
పఠాన్ ఇమామ్ బాజీ తండ్రి లేట్ మౌలాలి
పఠాన్ సుహానా తండ్రి లేట్ మౌలాలి
పై తెలిపిన R:8 నుండి R:11 వారల నివాసము ఇంకొల్లు గ్రామము, ప్రకాశం జిల్లా (ప్రస్తుతము బాపట్ల జిల్లా)

నోటీసు

పై నెంబరు పిటిషనులో 8 నుండి 11 రెస్పాండెంట్స్‌కు నోటీసు నిమిత్తం తేదీ.19-12-2023 కి వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా కాని, అడ్వొకేటు ద్వారాకాని, పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

// కోర్టువారి అనుమతితో //

ఒంగోలు
తేది 6-12-2023

ఇట్లు
పరుచూరి లక్ష్మీకుమారి
పువ్వాడ సింగయ్య
M. రవీంద్రనాథ్ రెడ్డి
పిటిషనర్ తరపు న్యాయవాదులు ఒంగోలు

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 72/2022 ఇన్ EA 393/2014 ఇన్ EP 580/2002 ఇన్ OS 51/1997

సూదనగుంట హనుమంతరావు
...పిటిషనరు/క్లెయిమ్ పిటిషనరు
వర్సెస్
చింతలపూడి రామకృష్ణ వగైరాలు ...రెస్పాండెంట్లు

To
R10) సూదనగుంట సాయికిరణ్మయి తండ్రి లేటు నాగేశ్వరరావు భర్త నందిపాటి అనిల్ బాబు హిందూ వయసు 34 సంవత్సరాలు గోపాలనగరం ఒంగోలు ప్రకాశం జిల్లా

నోటీసు

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనర్ / క్లెయిమ్ పిటిషనరు పై తెలిపిన నెంబరు పిటిషన్ను సూదనగుంట వెంకటప్రసాద్ నూ మిమ్మల్ని R9 మరియు R10 లు గా చేర్చమని ఆర్డర్ 1 రూల్ 10(2)R/w sec94(E)మరియు under section/151 cpc ప్రకారం దాఖలు చేసుకున గా పై పిటిషన్ మీ నోటీసు నిమిత్తం పై కోర్టు వారి ఎదుట తేదీ 22.12.2023కి వాయిదా అయి ఉన్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేదీ 22.12.2023న ఉదయం 10:30 కి హాజరపడి మనవి చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ ను తీర్మానం చేయుదురు అని తెలియపరుచు చున్నాము

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
M. అజయ్ బాబు
G. రామ మూర్తి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్ ఒంగోలు

అంబేద్కర్ అందరివాడు : మంత్రి

ప్రజాశక్తి - త్రిపురాంతకం

అంబేద్కర్ అందరి వాడని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సింగారెడ్డి, పోలిరెడ్డి,తహశీల్దారు కిరణ్, నాయకులు గోపాల్‌రెడ్డి, సుబ్రమణ్యం, గొట్టెముక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, పుల్లలచెరువు మండల కన్వీనర్‌సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ మేడం వెంకటరెడ్డి పాల్గొన్నారు. **మార్కాపురం :** భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత అంబేద్కర్ అని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జార్జి విద్యా సంస్థల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, త్రిపురాంతకం ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు పిచ్చయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, పోరెడ్డి చెంచిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, సురేష్ కుమార్ పాల్గొన్నాఉ.

కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాలనాగయ్య, కెవిపిఎస్ నాయకులు నాగరాజు, కాశయ్య, రమేష్, స్టీఫెన్, విక్టర్, పవన్, ఎంపిజె రాష్ట్ర నాయకులు రజాక్ పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** నటరాజ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సర్పంచి చిత్తూరి హారిక,కార్యదర్శి మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జోగి వెంకటనారాయణ, సిపిఐ నాయకులు తిరుమలయ్య, కోడి మోహన్‌రావు, శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. **పుల్లలచెరువు :** ఎంపిడిఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి కందుల వెంకటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లింగంగుంట్ల రాములు, ఎంపిడిఓ మరియదాసు, ఇఒఆర్‌డి శరత్, పంచాయతీ సెక్రెటరీ బాలు నాయక్ పాల్గొన్నారు. **కొత్తపట్నం :** అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఓ పి. సుజాత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఈతముక్కల పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ శివపార్వతి, ఎంపిపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, గ్రామ వాలంటీరు కొండలరావు, చెక్కా సురేంద్ర ,సరళ, సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిరాల విజయ్ కుమార్, సజన పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** మండల పరిధిలోని మహాద్మాపురం పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, విజయ భాస్కర్ రెడ్డి, చిన్న బాలయ్య, మర్రి మోషే, అహ్మద్ బాషా,శ్రీదేవి, హిమబిందు,వై.శ్రీను,సందాని బాషా, శశి భూషణ్, ఆర్. శ్రీను పాల్గొన్నారు. **మద్దిపాడు :** వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రబమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు, నాయకులు కాకుమాను సుబ్బారావు, అంగలకుర్తి సింగయ్య, కాసిం, కొండయ్య పాల్గొన్నారు. **వెలిగండ్ల :** అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, గోన వెంకటయ్య, టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కొండు విజయభాస్కర్‌రెడ్డి, గోన దేవా, అంకయ్య, తగరం అంకయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, టి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **చీమకుర్తి :** స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డరమణయ్య,ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, శేషయ్య, గంగుల శివపార్వతి, రావిపాటి రాంబాబు, యడ్లపల్లి రామబ్రహ్మం ,సూరంపల్లి హనుమంతరావు,నాగరాజు,యలమందపాల్గొన్నారు. కెఎన్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ రాష్ట్ర నాయకులు దుడ్డు వెంకటరావు, నాయకులు రాంబాబు, కొండలు, పోతురాజు, డేవిడ్‌రాజు, కిషోర్, బ్రహ్మయ్య పాల్గొన్నారు. **సిఎస్‌పురంరూరల్ :** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి బక్కా జేసురత్నం, దేవరాజు, ఏసురత్నం, జోసఫ్, దేవదానం, పేతురు, మార్క్, ఏసోబు, ఇజ్రాయేల్, బాషా పాల్గొన్నారు..**కనిగిరి :** అసమానతలు లేని సమావేశం కోసం అంబేద్కర్ కృషి చేసినట్లు టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకట్ రెడ్డి, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి.నారాయణ, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, బుల్లా బాల బాబు, గుడిపాటి ఖాదర్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. **దర్శి :** ఎమ్మెల్యే మద్దిశెట్టిక్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు.ఎంపిడిఒ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. **పొదిలి :** పొదిలి ఆర్‌టిసి డిపో గ్యారేజ్ ఆవరణలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సుందరావు, గ్యారేజ్ సూపర్‌వైజర్ నాగరాజు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజక వర్గ అధ్యక్షుడు సంద్రపాటి కాలేబు మాదిగ, ఎంపిజె కనిగిరి డివిజన్ నాయకుడు గురిజాల బాబురావు మాదిగ, దళిత బహుజన సేన పోరాట సమితి నాయకులు ఆదిమూలపు రవి, గంగవరపు నాగులు, మల్లెల శ్యామ్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల సురేష్ మాదిగ పాల్గొన్నారు. **పిసిపల్లి :** మండల పరిధిలోని గోపవరపుపల్లి అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భ:గా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ఆర్.శ్రీనివాసులు, జి.సంజీవ్, ఉపాధ్యాయులు డి.సుబ్బరాయుడు, కె.గురువారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దారు కె.ప్రవీణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి పి.మహేష్‌నాగ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రాజు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **శింగరాయకొండ :** మండల పరిధిలోని కలికవాయ గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కొండపి నియోజకవర్గం కార్యదర్శి వేసుపోగు మోజెస్, కెవిపిఎస్ మండల కన్వీనర్ పేముల బాబూరావు, టంగుటూరి రాము, పేముల భాస్కర్, రావినూతల బుజ్జి, పేముల అచ్చయ్య, కసుకుర్తి ప్రసాదు, మిడసల రాము, వల్లూరి రవి పడిదపు రవి కుమార్ పాల్గొన్నారు.


తహశీల్దారు ఉష ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఒంగోలు సబర్బన్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నగర కన్వీనర్ కటారి శంకర్, చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, దామారాజు క్రాంతికుమార్, నత్తల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేర్నమిట్టలో....

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 40వ డివిజన్ పరిధిలోని పేర్నమిట్ట ఇందిరానగర్ కాలనీలో అంబేద్కర్ చిత్రపటానికి స్థానిక కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

కొండపి : అసమానతలు లేని అభివద్ధి సాధన కోసం ఉద్యమిం చటమే అంబేద్కర్‌కు ఘన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి.మస్తాన్ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై. సతీష్, వై.నారాయణ, సిద్ధయ్య, వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్



ఒంగోలులో నివాళులర్పిస్తున్న మేయర్ గంగాడ సుజాత



కనిగిరిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి యువకుడి బంధువులు

పెట్రోల్ పోసుకొని యువకుడు ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓ వ్యక్తి తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. యర్రగొండపాలెంనకు చెందిన మోజేష్ అనే యువకుడిని ఓ కేసు విషయమై పోలీసులు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇది అవమానంగా భావించిన మోజేష్ పోలీస్ స్టేషన్‌లోనే తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు వెంటనే మంటలు ఆర్పి క్షతగాత్రుడిని యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న బంధువులు పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

బైకు ఢీకొని పాదచారికి గాయాలు

ప్రజాశక్తి- అద్దంకి

బైకు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. స్థానిక రాజీవ్ కాలనీ మెయిన్ రోడ్ లో నివాసముంటున్న కరి వెంకట్రావు పనులు ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామానికి చెందిన ప్రసన్న బైకుపై వస్తూ వెంకట్రావును ఢీకొన్నాడు. దీంతో వెంకట్రావును తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు హాస్పిటల్‌కు తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

స్థానిక కంభం రోడ్డులోని బ్రహ్మంగారి గుడి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. ఈ విషయం గురించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ సువర్ణ ఘటన స్థలానికి చేరుకుని మతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు.

పాము కాటుకు మహిళ మృతి

చీమకుర్తి : పాము కాటేయడంతో మహిళ మృతిచెందిన ఘటన చీమకుర్తిలో బుధవారం జరిగింది. స్థానిక రామనగర్ చివర లైనులో నివాసం ఉంటున్న అనంతలక్ష్మి(28) పశువుల మేత కోసం బుధవారం తమ ఇంటి పక్కనే ఉన్న గడ్డివాము దగ్గరకు వెళ్ళింది. అక్కడ ఆమెను పాము కాటేసింది. ఆమెను ఒంగోలుకు తరలించగా పరిస్థితి విషమించడంతో మృతిచెందింది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైకులు ఢీకొని వ్యక్తికి గాయాలు

శింగరాయకొండ : శింగరాయకొండలోని శాంతి థియేటర్ సమీపంలో బుధవారం రాత్రి బైకులు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బైరాగిమాన్యంకు చెందిన నార్ని కోటేశ్వరరావు బైకుపై వస్తున్నాడు. అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి బైకుపై వస్తూ కోటేశ్వరరావును ఢీకొన్నాడు. దీంతో కోటేశ్వరరావు తలకు గాయం కావడంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

బాధితులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున, కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదగా నిత్యవసర సరుకులు, నగదు బుదవారం అందజేశారు. ఐలవరం గిరిజన వాసులు పూరిగుడిసెల్లో నివాసం ఉంటూ తుఫానుకు దెబ్బతినే ప్రమాదం ఉన్న దృష్ట్యా ప్రత్యేక అధికారి నీలం దేవరాజు సూచనల మేరకు 26కుటుంబాలను శిభిరానికి తరలించారు. ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున నగదు, 20కిల్లో బియ్యం, నిత్యవసర సరుకులు అందించినట్లు సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు తెలిపారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఒకప్పుడు వ్యవసాయం దండగని టిడిపి నాయకులు అన్నారని, నేడు వ్యవసాయమే ముద్దనే రీతిలో జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇన్ ఫుట్ సబ్సిడీ, భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ ఇన్పుట్ సబ్సిడీ అందించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నప్పటికీ ప్రతిపక్షాలు మాత్రం మాట్లాడటానికి ఏమీ లేని ఈ విధంగా ఆరోపణ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ పేల షారోన్, తహశీల్దారు


సరుకులు పంపిణీ చేస్తున్న మంత్రి నాగార్జున, కలెక్టర్ బాషా

డి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి ఉదయభాస్కరి, ఎంపీటీసీ మురుగుడు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కర్ర జయశ్రీ, గోలి శ్రీనివాసరావు, హేమ సుందర్రావు, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఐలవరంలో గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు తెలిపారు. రూ.80లక్షలతో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

చుండూరు : మండలంలోని వలివేరు గ్రామంలో తుఫానుకు నష్టపోయిన సంచార జాతుల కుటుంబాలను పరామర్శించి ఎడ్లపల్లి గ్రామంలో సహాయ శిబిరం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.2500ఆర్థిక సహాయం, భోజన వసతి కల్పించారు. కార్యక్రంలో మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున, ఎంపిపి రూబెన్, సర్పంచ్ అప్పిరెడ్డి, వెలివేరు శివరామకృష్ణారెడ్డి, యడ్లపల్లి సత్యనారాయణ, తహశీల్దారు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలోని ఏల్చూరు, కొమ్మాలపాడు గ్రామాలలో తుఫాన్ బాధిత ఎస్టి కుటుంబాలకు తహసిల్దారు టీ ప్రశాంతి నిత్యవసర సరుకులను అందజేశారు. ఏల్చూరులో 15ఎస్టీ కుటుంబాలకు, కొమ్మాలపాడు గ్రామంలో 10ఎస్టి కుటుంబాలకు 25కిలోల బియ్యం, కిలో నూనె ప్యాకెట్, కందిపప్పు కిలో, ఉల్లిపాయలు, కూరగాయలను అందజేశారు. బాధితులను గుర్తించడంలో అధికారులు విఫలమైనారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఆదం షఫీ, సర్పంచి మోతాదు మహబూబ్ జానీ, ఖాదర్ మస్తాన్, రేషన్ షాపు డీలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : తుపాన్ కారణంగా స్థానిక జెడ్‌పిహెచ్ స్కూల్ పునరావాస కేంద్రంలోని బాధితులను తహశీల్దారు పరిశీలించారు. బాధితులకు అల్పాహారం అందజేశారు. పునరావాస కేంద్రంలోని చిన్న పిల్లలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఓ పుష్పలత, విఆర్ఓ రేణుక, వీఆర్ఏ సుజిత్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి : సీపీఎం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని వివిధ గ్రామాల్లో తుఫాను వల్ల నేలవాలిన వరిపంటను సిపిఎం బృందం పరిశీలించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 80వేల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. వీటిల్లో రేపల్లె మండలంలో 19800ఎకరాలు వరి సాగు చేశారని తెలిపారు. వర్షం నీటిలో ఈ పంట మొత్తం మునిగి పోయింది. పంటను కాపాడుకోవడం కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. పొలంలో నీళ్లు బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. డ్రైనేజీ అధికారులు గతంలో సమగ్రమైన మరమ్మత్తులు చేయకపోవడంతో ఇంకా పంట భూముల్లోనే వర్షం నీళ్లు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన వర్షం నీళు ళ బయటికి వెళ్లేలాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తుఫాన్ వల్ల చేతికివచ్చిన వరి పంట నీటమునిగి రైతులు, కౌలురైతులు నష్టపోయారు. ప్రభుత్వం ఎన్యూమరేషన్ చేసి పూర్తిగా నష్టపరిహారం చెలించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కౌలు రైతులు అప్పుచేసి


బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు

ఎకరాకు రూ.35వేలవరకు పెట్టుబడి పెట్టారు. రూ.20వేలు కౌలుచెల్లించి పూర్తిగా నష్టపోయారు. ప్రభుత్వం ఆదుకోకపోతే కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. కొద్దిమంది కౌలురైతులకు కౌలుకార్డులు లేవు. ఈక్రాప్ చేయలేదు. కావున ఈక్రాప్‌తో సంబంధంలేకుండా పూర్తిగా నష్టపరిహారం ఇవ్వలని డిమండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి దానియేలు, సిపిఎం నాయకులు కె రమేష్, డి శ్రీనివాసరావు, వి మావో పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

పునరావస కేంద్రాల్లోని కుటుంబాలకు రూ.2500, ఇళ్లల్లోకి నీళ్లు చేరిన బాధితులకు రూ.10వేలు ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇచ్చి ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా ఇళ్ళు నిర్మాణం చేయాలని సీపీఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. మండలంలోని పెనమూడి పునరావస కేంద్రాలను, పట్టణంలోని 20వ వార్డు ఐబీపీ పెట్రోల్ బంక్ వెనకాల 60ఇళ్ళను పరిశీలించారు. పునరావస కేంద్రానికి రాకుండా కొన్ని కుటుంబాలు ఇళ్ల దగ్గర తల దాచుకున్నారని, వారి పేర్లను కూడా జాబితాలో చేర్చాలని కోరారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లను గుర్తించాలని కోరారు. వార్డులో నీట మునిగిన 60ఇల్ల ప్రజలు సొంతంగా నీళ్లు తోడించుకున్నారని తెలిపారు. నష్టపోయిన వారందరినీ నిష్పక్షపాతంగా గుర్తించి పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె నాయకులు కె.ఆశీర్వాదం, కే.రమేష్, జి.దానియేలు, డి.శ్రీనివాసరావు, అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల


వినతి పత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

విద్యాపరమైన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డీఈఓ పివిజె రామారావుకు వినతిపత్రం బుదవారం అందజేశారు. ఇన్విజిలేషన్ చేస్తూ సస్పెండ్ అయిన ఐదు గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్ కాలాన్ని క్రమ బద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈపురుపాలెం జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయిని సూధావాణికి చైల్డ్ కేర్ లీవ్ మంజూ రుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పదో తరగతి స్పాట్ బకాయిలున్న ఉపాధ్యాయులకు చెల్లించాలని పేర్కొన్నారు. సిసిహెచ్‌ల నియామకానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. స్వచ్ఛంద పదవీవిరమణకు కుంకలమర్రు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎస్ సుబ్బారావు చేసుకున్న దరఖాస్తును పరిశీలించాలని అన్నారు. జీతాల సమస్యలున్న రేపల్లె టౌన్, భట్టిప్రోలు, జాంద్రపేట, మక్కెనవారిపాలెం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అద్దంకి మండలం గొరకాయపాలెం ఉపాధ్యాయిని మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరు ఉత్తర్వులో తప్పుగా వచ్చిన పేరును సవరించాలని కోరారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంఆర్‌సి కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, బాలాజీ, నారాయణ, పి శ్రీనివాసరావు, సురేష్, సంజయ్, సీనియర్ నాయకులు రత్నారాజు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

మిచౌంగ్ తుఫాన్ ఈదురు గాలులతో నిరాశ్రయులైన ఎస్టీ కుటుంబాలు చలికి గజ గజలాడుతూ ఉణుకుతున్నారు. కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారు. 60ఎస్టి కుటుంబాలకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో దుప్పట్లు తినుబండారాలు బుదవారం అందజేశారు. తహాశీల్దారు నెహ్రు బాబు, ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి, ఎంఇఓ జి శేషగోపాలం చేతుల మీదగా అందించారు. తహాశీల్దారు నెహ్రూ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ తుఫాను బాధితులకు దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, మండల అధ్యక్షులు కె రాజేష్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్‌రావు, గౌరవాధ్యక్షులు వై శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్స్ డి హరిబాబు, ఎండి హుస్సేన్, గౌస్ పాల్గొన్నారు.


నేల ఒరిగిన అరటి తోటలను చూపుతున్న రైతులు

అరటికి తీవ్ర నష్టం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తుఫాన్ కారణంగా కురిసిన వర్షానికి ఈదురు గాలులు తోడవటంతో వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అరటి తోటలు గెల దశలో ఉండగా విరిగిపడిపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. నోటి కాడికి వచ్చిన అరటి గెలలు కంటి ముందే ఇరిగి పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత 4ళ్లుగా ప్రతి ఆట ఏదో రూపంలో ప్రకృతి విపత్తులతో పంటలు నష్ట పోతున్నామని, పరిహారం అందించటం లేదని వాపోతున్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

నష్టం అంచనాలు తయారుచేయండి

అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి చెరుకుపల్లి

వర్షాలకు నష్టపోయిన పంట నష్టం జాబితాలను సక్రమంగా తయారు చేసి నివేదిక అందజేయాలని కలెక్టర్ రంజిత్ భాష అధికారులను ఆదేశించారు. మండలంలోని కనగాల గ్రామంలో వర్షాలకు తడిసిన వరి పైరును ఆయన బుధవారం పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ సక్రమంగా రూపొందించి నివేదికలు అందజేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, ప్రత్యేక అధికారి తమ్మాజీరావు, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎఓ టి బాలాజీ గంగాధర్ పాల్గొన్నారు.


బాధితులతో కలెక్టర్ రంజిత్‌బాషా

భట్టిప్రోలు : మండలంలోని పల్లెకోన, కోనేటిపురం, రాచూరు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలను నమోదు చేసేందుకు ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. రైతులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఎలాంటి అధైర్య పడవద్దని ఎంపీపీ డివి లలిత కుమారి, ఎంపీడీఓ గుమ్మ చంద్రశేఖర్, ఎఓ మీరయ్య, జెడ్పిటిసి ఉదయ భాస్కరి, బాలాజీ, మల్లేశ్వరరావు ఉన్నారు.


వరిని పరిశీలిస్తున్న ఎంపిపి లలిత

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయులని, అందరి వాడని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, వైసిపి పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జీ, గుంటూరు మాధవరావు, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి వేటపాలెం అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్స్‌లు, డిఈఏసయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ డొక్కా కొండయ్య పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న బలరాం

ఇంకొల్లు రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దారు పి బ్రహ్మయ్య, కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విలేజ్ సర్వేయర్లు, విఆర్ఓలు పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాశక్తి - చీరాల

బహుజనల రాజ్యాధికారమే లక్ష్యంగా బిఎస్‌పి ఆవిర్భవించబడిందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి అన్నారు. బిఎస్పీ కార్యాలయంలో మాజీ ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ పచ్చ కళాధరరావు బిఎస్పీలో చేరారు. బీఎస్పీ నాయకులు భగత్ సింగ్, కాటి మార్క్ పాల్గొన్నారు.


బిఎస్‌పిలో చేరిన రిటైర్డు ఇంజనీర్ కళాధరరావు

అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి- వెలిగండ్ల

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ గర్భిణులు ,బాలింతలు, 0 నుంచి ఆరు సంవత్సరాలు లోపు పిల్లలకు అంగన్‌వాడీలు వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ వారికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించటం లేదన్నారు. అంగన్‌వాడీలకు ఇస్తున్న గౌరవ వేతనాలతో వారు జీవనం గడపటం కష్టంగా ఉందన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించపోతే ఈ నెల నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు. సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలపై యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు వెంకటశ్రీలక్ష్మి, ఎ. నారాయణమ్మ, టి.ప్రమీల, మాదిరెడ్డి బాలనాగమ్మ, నాగేశ్వరమ్మ, రమాదేవి, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, దీనమ్మ, మరియమ్మ, గూడూరు సలోమి, పవిత్ర పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు మల్లేశ్వరి, పద్మావతి, రామకుమారి, రూత్‌మేరి, రామ సుబ్బమ్మ, నసీమా, షంషాద్, విజయలక్ష్మి, రవణ, అంజమ్మ పాల్గొన్నారు.



గిద్దలూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

శింగరాయకొండ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8 నుంచి సమ్మెబాట పట్టనున్నారు. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోజస్, పేముల బాబూరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షేక్‌కమీరునిషా, రత్నకుమారి పాల్గొన్నారు.

జరుగుమల్లిలో..

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని జరుగుమల్లిలో అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బెల్లం శేషమ్మ, కె.హేమలత, విజయలక్ష్మి, టీ.విజయ, వరమ్మ, సిఐటియు నాయకులు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



శింగరాయకొండలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి

కొండపిలో..

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, ఆర్. విజయనిర్మల, పి.ఆదిలక్ష్మి, సరితాదేవి, శేషమ్మ, మస్తానమ్మ, ప్రమీల, రంగమ్మ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల యూనియన్ నాయకురాలు డి. స్వర్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. ఆవులయ్య, సిఐటియు నాయకుడు ఎస్‌కె. అన్వర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కొండమ్మ ,ఆదిలక్ష్మి, మున్నా, సోములు బాయ్ ,భారతి, కష్ణకుమారి పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-త్రిపురాంతకం

తుపాను కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని గొల్లపల్లిలో తుపాను కారణంగా నేలకొరిగిన వరి పంటను వ్యవసాయాధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో తుపాను ప్రభావం వల్ల 5,478 ఎకరాల్లో వరి, 798 ఎకరాల్లో సజ్జ, 311 ఎకరాల్లో కంది, 3,399 ఎకరాల్లో మినుము, 20,499 ఎకరాల్లో పొగాకు, 128 ఎకరాల్లో నువ్వులు, 7,761 ఎకరాల్లో శనగ, 30 ఎకరాల్లో పెసర, 72 ఎకరాల్లో ఉలవలు, 67 ఎకరాల్లో జొన్న కలిపి మొత్తం 38,483 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచి ఓబుల్‌రెడ్డి తిరుమల్లయ్య, వైసిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి,తహాశీల్దారు కిరణ్, ఎఒ నీరజ, బీసీ నాయకుడు పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో పంటలను పరిశీలిస్తున్న మంత్రి సురేష్



కనిగిరిలో నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న డాక్టర్ ఉగ్ర

కనిగిరి : తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. మండల పరిధిలోని మండాదివారి పల్లి, తక్కెలపాడు గ్రామాలలో తుపాను ప్రభావం కారణంగా దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు. వరి, మిరప, మినుము పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి నివేదికలు ఉన్నత అధికారులకు అందజేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో వరిపంటను పరిశీలిస్తున్న నాయకులు

పొదిలి : మిచౌంగ్ తుపాను కారణంగా నీటి మునిగిన పొగాకు తోటలను పొగాకు బోర్డు, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండల పరిధిలోని అన్నవరం, చింతగంపల్లి, అగ్రహారం, కెల్లంపల్లి, గుండ్లసముద్రం, కాటూరిపాలెం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి. గిరిరాజ్ కుమార్, ఎఒ జైనులాబ్దిన్, ఫీల్డ్ ఆఫీసర్ కె.దుర్గా ప్రసాద్ , ఎస్‌కె. బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాడు : మిచౌంగ్ తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందజే యాలని తెలుగు రైతు మండల అధ్యక్షులు రావి ఉమా మహేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో తుపాను కారణంగా దెబ్బతిన్న పొగాకు పంటను పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, వెల్లంపల్లి బోర్డు వేలం నిర్వహణ అధికారి సత్య శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ పొద వరప్రసాద్, చలమయ్య, దామోదర్, రైతులు వెంకయ్య చౌదరి, సుధాకర్, సురేంద్ర, రాంబాబు, నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

చీమకుర్తి : తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలను దెబ్బతిన్న పంటలను రైతుసంఘం, సిపిఎం నాయకులు బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని కెవిపాలెం, ఏలూరివారిపాలెం,గోనుగుంట తదితర గ్రామాలలో పొగాకు పంట దెబ్బతింది. చినరావిపాడు, బూసరపల్లి గ్రామాల్లో మిరప పంట, మినుము పంట దెబ్బతింది. పాటిమీదపాలెంలో వరి పంట నేలమట్టమైంది. పాటిమీదపాలెంలో దెబ్బతిన్న రైతు సంఘం మండల కార్యదర్శి క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, సంఘం నాయకులు కుమ్మిత శ్రీను, క్రిష్టిపాటిశ్రీనివాసులరెడ్డి,కెశ్రీనులు వరి పంటను పరిశీలించారు. రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, రైతుసంఘం నాయకులు జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీను, నాయకులు పంగులూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** తుపాను కారణంగా మండల పరిధిలోని బొమ్మలాపురం గ్రామంలో నేలకొరిగిన అరటి, పొగాకు తోటలు నేలకొరిగాయి. కోసి ఎండబెట్టిన పొగాకు తడిసి పోయింది. గాలి శ్రీనివాసరెడ్డి మూడు ఎకరాల్లో సాగు చేసిన అరటి తోట నేలమట్టమైంది. రమణారెడ్డి, కిక్కూరి నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డిలు సాగు చేసిన అరటి తోటలు కూడా నేలమట్టమయ్యాయి. ఎఒ జవహర్‌లాల్ నాయక్ బొమ్మలాపురం గ్రామంలో దెబ్బతిన్న తోటలను పరిశీలించారు. నష్టం అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆయన చెప్పారు. **కొండపి :** తుపాను కారణం దెబ్బతిన్న పొగాకు పంటను బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ పరిశీలించారు. మండల పరిధిలోని ముప్పవరం, మిట్టపాలెం, గోగినేని వారి పాలెం గ్రామాల్లో పర్యటించి పొగాకు పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు బొడ్డపాటి బ్రహ్మయ్య, సీనియర్ గ్రేడింగ్ అధికారి టి.సాయికుమార్, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి -కనిగిరి

కులగణన సర్వేను ప్రణాళిక బద్ధం నిర్వహించాలని ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 18లోపు సర్వేను పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని సంఘాల నాయకులు కులగణన సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు లక్ష్మీనారాయణ, కమిషనర్ నారాయణరావు, డిఎఒ జయవర్ధన్,ఆర్‌ఐ రమేష్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు **దర్శి :** ఈనెల 9 నుంచి కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కుసుమ కుమారి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో కులగణన సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి జి.శోభన బాబు, డిటీ రవిశంకర్, ఎంఇఒలు కాకర్ల రఘురామయ్య, రమాదేవి,ఎపిఒ కళ్యాణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు .**హనుమంతునిపాడు :** కులగణన సర్వేపై ఎంపిడిఒ కె. లలిత ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి ఇంటిని కవర్ చేస్తూ సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, తహాశీల్దారు ఉయ్యాల పుల్లారావు, పరిపాలన అధికారి కష్ణారావు, ఇఒఆర్డిఇ షరీఫ్, హౌసింగ్ ఎఇ కొండయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుల గణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, ఇఒఆర్‌డి డి.నాగమల్లేశ్వరి, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిషత్ కార్యాలయంలో కుల గణన సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అద్దంకి శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 19లోపు సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి, తహాశీల్దారు సాజిద, నోడల్ అధికారులు, ఎంపిటిసిలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - కురిచేడు.

మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని జడ్‌పిటిసి నుసుం వెంకటనాగిరెడ్డి కోరారు. మండల పరిధిలోని కల్లూరు, ఆవుల మంద, పడమర నాయుడు పాలెం, పడమర వీరాయిపాలెంలో వరి పంట దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. పొగాకు, మిర్చి, కంది పంటలు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు చేసి నివేదికలు ఉన్నతస్థాయి అధికారులకు అందజేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు.

10న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కనిగిరి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 10న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉగ్ర క్యాంపు కార్యాలయ ప్రతినిధి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశిబిరం సందర్భంగా స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వరి పంటకు తీవ్ర నష్టం

- జిల్లాలో 74 పునరావాస కేంద్రాలు
- 1319మందికి ఆశ్రయం కల్పించాం
- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



సమావేశంలో కలెక్టర్ పి రంజిత్‌బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో వరి పంట అధికంగా నీట మునిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. తుపాను నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. ముందుగా జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుపాను ప్రభావం ఉన్నప్పటికీ జిల్లాలో భారీ నష్టం జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. 25 మండలాలలో వర్షం కురిసిందని, 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. కేవలం రెండు చోట్ల చిన్న ప్రమాదాలు జరిగాయని, రెండు గోడలు కూలి నాలుగు గొర్రెలు చనిపోయాయన్నారు. 32 ఇళ్లు దెబ్బ తిన్నాయని, 37 గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. 350 స్తంభాలు పడిపోయాయని, రాత్రి రెండున్నర గంటల వరకు విద్యుత్ శాఖ అధికారులు రోడ్లమీదనే ఉండి విద్యుత్ సరఫరా చేసినట్లు వివరించారు. ప్రస్తుతం 90 శాతంగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు. పర్చూరు సబ్ స్టేషన్ దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని పనులు జరుగుతున్నాయన్నారు. అధికంగా సూర్యలంక, ఓడరేవు ప్రాంతాలలో వారిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. జిల్లాలో 74 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1,319 మందికి ఆశ్రయం కల్పించామని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. 2,500 మందికి భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నామని, బుధవారం సాయంత్రానికి వారిని ఇళ్లకు పంపుతామన్నారు. పునరావాస కేంద్రాల నుంచి వెళ్తున్న వారికి ప్రభుత్వం నిర్దేశించినట్లు ఐదు వస్తువులు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. 70 వేల హెక్టార్లలో ధాన్యం నీట మునిగిందని, పొలాల్లో నీరు ఉల్వ లేకుండా దిగువకు పంపే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా ఈ పనులు చేపట్టామన్నారు. ప్రతి మండలానికి ప్రొక్లైన్లు, జెసిబి యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామని, రూ 25 లక్షలు నిధులు ఇచ్చామన్నారు. బాపట్లలో అధికంగా పండే ధాన్యం, శనగ, అరటి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంటల నష్టం అంచనాల సర్వే పనులు మొదలయ్యాయన్నారు. కారంచేడు, మార్టూరు, పర్చూరు మండలాలలో పంట కాలువల ద్వారా రహదారులకు అంతరాయం ఏర్పడగా వాటిని పునరుద్ధరించామన్నారు. తీర ప్రాంతంలో వలలు, బోట్లు దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటికే 93 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. గేదెలకు అంటూ వ్యాధులు రాకుండా టీకాల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించామన్నారు. తుపాను నష్టంపై మూడు రోజుల్లో అంచనాల సర్వే పూర్తి చేసి నివేదిక పంపుతామన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వోఓ పి వెంకటరమణ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పొలంలో నీటి తీసేందుకు కాల్వలు చేస్తున్న రైతు

రైతుల భగీరథ యత్నం

ప్రజాశక్తి - దొనకొండ

తుఫాన్ కారణంగా కురిసిన ఈదురు గాలులు, ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంకు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన మిర్చి పంటలో నీరు నిల్వ ఉండటంలో నీరు ఎక్కువై మొక్క చనిపోతుంది. గాలులకు కాయలు రాలిపోవటంతో రైతులు ఉన్న కొద్దిమేరైనా పంటను కాపాడుకోవాలని పంటలో చేరిన వర్షం నీటిని బయటకు పంపేందుకు భగీరదయత్నం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి, ఎకరాకు నారు, యూరియా, ఎరువులు, కూలీలు కలిపి దాదాపు ఎకరాకు లక్ష రూపాయల రకు ఖర్చు చేశామని పంట ఆశాజనకంగా ఉండటంతో సంతోషంతో ఉన్న తమకు తుఫాన్ కొంప ముం చిందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశతో ఉన్న తమకు వర్షం కారణంగా ఎకరాకు ఐదు క్వింటాళ్లు వచ్చేలా లేవని తుఫాన్ తమకు నష్టాలు మిగిల్చిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం గుర్తించి తగిన పంట నష్టం అందిచేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

అధిక వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో తుపాను తీరం దాటడానికి ముందు రోజు సోమవారం జిల్లా వ్యాప్తంగా 3151.2మి.మీ వర్షపాతం నమోదు అయింది. తుపాను బాపట్ల వద్ద తీరం దాటిన రోజు మంగళవారం ఉదయం 8.30 నుంచి బుధవారం ఉదయం 8.30 వరకు 24 గంటల్లో 1849.9 మి.మీ వర్షపాతం నమోదు అయింది. రెండు రోజుల పాటు జిల్లాలో 5001.1మి.మీ వర్షపాతం నమోదు అయింది.



పంట పొలాలు పరిశీలిస్తున్న అధికారులు

నీటమునిగిన పంటల పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

గత రెండు రోజులుగా కురిసిన వర్షలకు దెబ్బతిన్న మిరప, శనగ, వరి పంటలను బుధవారం వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొక్కలను నిలబెట్టి, పొలాలలో నీటిని తీసివేయాలని, శనగ పంటలో తట్టు పొలాలులో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని సూచించారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వ్యవసాయశా అధికారి జి వెంకట స్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ, కుసుమ, ప్రజాప్రతినిధులు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి జెండాపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నరేంద్రవర్మ

సచివాలయంపై వైసీపీ జెండా

ప్రజాశక్తి - బాపట్ల

అధికార పార్టీకి జెండాలు మీద వున్నఆసక్తి ప్రజా సమస్యల పరిష్కారంలో లేదని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆరోపించారు. స్థానిక 10వ వార్డు సచివాలయాల కార్యాలయంలో వైసిపి నాయకులు జెండా ఏర్పాటు చేయటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలపై ఎంఎల్‌ఎ కోన రఘుపతి జెండా ఏర్పాటు చేయటం ఏమిటని సచివాలయ సిబ్బందిని నిలదీశారు.

దెబ్బతిన్న ప్రతి గింజా కొంటాం : మోపిదేవి



నీట మునిగిన వరి పరిశీలిస్తున్న మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి - రేపల్లె

తుపాను వల్ల నష్టపోయిన ప్రతి గింజ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు చెప్పారు. నేలకొరిగిన పంట పొలాలను బుధవారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి నష్టం లేకుండా అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. పంట నష్టం అంచనాల్లో రాజకీయాలకు తావులేకుండా జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే ఎన్యూమరేషన్ ప్రారంభించాలని చెప్పారు. రైతులు మనోధైర్యంతో ఉండాలని అన్నారు. తుపాను నష్ట తీవ్రతను తగ్గించేందుకు సీఎం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి, అప్రమత్తం చేశారని అన్నారు. నిధులు విడుదల చేసి, ముందస్తు సహాయక చర్య లను ముమ్మరం చేశారని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ సుధాహాసన్, వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకరరావు, వైసిపి అధ్యక్షులు మండలి అంజయ్య, పెనుమూడి సర్పంచ్ దారం విజయ్, కనపర్తి రవికిరణ ఉన్నారు. పట్టణంలో 23వ వార్డులోని లాల్ బహుదూర్ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సహాయక శిబిరంను ఎంపి మోపిదేవి వెంకటరమణారావు సందర్శించారు. కేంద్రాల్లో ఉన్న 240మందికి కావలిసిన 25కిలోల బియ్యం, రూ.2500ఆర్థిక సహాయం, కూరగాయలు, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం సహాయక చర్యలను చేసిందని అన్నారు. వాలంటీర్ దగ్గర నుంచి ఉద్యోగులు అందరూ పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ విశ్వనాథ గుప్తా, కమిషనర్ బి విజయ సారథి, తులసి దుర్గాప్రసాద్, లోయ బాబు, నాంచారయ్య, బేతపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నగరం : పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలోని సజ్జవారిపాలెంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఆరుగాలం రైతులు శ్రమకోర్చి పండించిన పంటలు దెబ్బతినటం బాధాకరమని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని పూడ్చలేమని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. తడిసిన, రంగుమారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని సైతం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. పంటల నష్టం అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండల ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, ఎఒ వి రమేష్ బాబు, చైర్మన్ టి అనిల్ కుమార్, వైసీపీ జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరరావు, ఈదులమ్మ దేవస్థానం చైర్మన్ చింతల హరిప్రసాద్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం



తహశీల్దారుకు వివరిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - అద్దంకి

తుఫాను ప్రభావంతో మండలంలో అధిక వర్షపాతం నమోదు అయింది. తీవ్రమైన ఈదర గాలులు తాకిడికి సింగరకొండపాలెం ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న కొంతమంది తమ ఇళ్ళను కోల్పోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఇళ్ళు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. సిపిఎం బృందం కాలనీవాసులు కలిసి అక్కడ విషయాలను పరిశీలించారు. సిపిఎం కార్యదర్శిగా తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఇల్లు కోల్పోయిన పేదలకు నష్టపరహారం చెల్లించాలని కోరారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు కూడా ఆదుకోవాలని అన్నారు. ఎంతోకాలంగా ఇక్కడ జీవిస్తున్న పేదలకు పట్టాలు కూడా లేవని తెలిపారు. వర్షంలో గుడిసెల్లోనే ఉన్నామని మధ్యాహ్నం తర్వాత అధికారులు వచ్చి పునరాస కేంద్రానికి తరలించారని తెలిపారు. పట్టాలు లేక పూరీ గుడిసెలు వేసుకొని ఇక్కడే నివాసం ఉంటున్నామని సిపిఎం నేతలకు బాధితులు తెలిపారు. తహశీల్దారు దృష్టికి సమస్య తీసుకెళతాయని తెలిపారు. తుపాన్ కారణంగా పంటలకు తీరవైన నష్టం వాటిలిందని అన్నారు. పొగకు, మిర్చి, పత్తి ఇతర అనేక పంటలకి పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కమరగిరి ప్రమీల, కె హనుమంతరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిన్న వయసు నుంచి ఎంతగానో శ్రమించి, ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ కష్టపడి చదివి అనేక డిగ్రీలు పూర్తి చేసిన అపరిమేధావి. దీన జనరోద్ధణకు, అస్పృశ్యత నిర్మూలనకు, అంటరానితనం నిర్మూలించడానికి, సమాజంలో ప్రజల మధ్య ఐక్యత తీసుకురావడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి మనిషికి ఒకే విలువనిస్తూ విశాల భారతదేశాన్ని సమూలంగా ఏకతాటిపై ఉలిపే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించారన్నారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తమ జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏ.ఆర్.డి.ఎస్.పి ఏమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథ రావు , వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, హొమ్ గార్డ్స్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు

అంబేద్కర్‌కు ఘన నివాళి



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - రేపల్లె

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. దేశానికి ఘనమైన రాజ్యాంగాన్ని ఇచ్చినప్పటికీ దాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని అన్నారు. బిజెపి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నదని అన్నారు. రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేయడమే అంబెద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె ఆశీర్వాదం, వి లక్ష్మణరావు, వై నవీన్, డి శ్రీనివాసరావు, జె ధర్మరాజు, కె రమేష్ పాల్గొన్నారు.

రేపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ భారత్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జై భీంరావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ మాట్లాడారు. రాజ్యాంగా ఆదేశిక సూత్రాలు దేశప్రజలందరికీ న్యాయం చేసేవిధంగా రూపందించారని అన్నారు. అంబేద్కర్‌కు మరణం లేదని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒకరు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మునిపల్లి సుబ్బయ్య, ఆయుబ్ ఖాన్, కాకుమాను గురు బ్రహ్మం, నల్లూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, గోపి, ఎమ్మార్పీస్ నాయకులు పోలిమెట్ల నాగేశ్వరరావు, నేరుసు వెంకటరావు నాయుడు, కర్ర బాబురావు, గుజ్జర్లమూడి బాబు పాల్గొన్నారు.

అద్దంకి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహం వద్ద ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడని అన్నారు. అందరికి సమాన హక్కులు అందేలా, సమసమాజ స్థాపనే ధ్యేయంగా రాజ్యాంగాన్ని ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, మేదరమెట్ల మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, ఎస్బిఐ విశ్రాంత, వడ్డీముక్కల నాగేశ్వరరావు, కట్టా నాగేశ్వరరావు, అంకం నాగరాజు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, సయ్యద్ హుసేన్, భాష, ఖాసీం, బత్తుల చందు, రింకు, కొండా వీరాంజనేయులు, మంచు హనుమంతరావు, ఫణి, అజిల్, తిప్పబత్తిన శ్రీను పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మల్లాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరాల : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవరపల్లి బాబురావు, డేటా జోసెఫ్, శవనం నాగేశ్వర్ రెడ్డి, అంజిరెడ్డి, డేటా రవి, నాయకులు పాల్గొన్నారు.

చీరాల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పేరాల రైల్వే గేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, పేరాల శృంగార పేట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ విలువలు కాపాడుకునేందుకు ఐక్యంగా ముందుకు నడవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు, షేక్ యాసిన్, ఎం గౌరీ అమర్నాథ్, ఉసురుపాటి సురేష్ పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక బొమ్మలు సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నియోజకవర్గం వైసిపీ ఇంచార్జి అమంచి కృష్ణమోహన్ నివాళులు అర్పించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చంద్రమౌళి

దెబ్బతిన్న మిర్చి పంటల పరిశీలన



తడిసిన పంటలను పరిశీలిస్తున్న గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- సంతమాగులూరు

మిచౌంగ్ తుఫాన్ భారీ వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో రైతులు సాగు చేసిన మిర్చి, శనగ, అరటి, మొక్కజొన్న పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలు, ఈదురుగాలులకు పంట పొలాలు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని అన్నారు. 15వేల ఎకరాలకు పైగా రైతులకు పంట నష్టం జరిగిందన్నారు. మిర్చి సాగు చేసిన కౌలు రైతులకు పంట కౌలు కాకుండా రూ.2లక్షల మేరకు నష్టం వాటిలిందని అన్నారు. మిర్చి పొలాల్లో పూర్తిగా పండు మిరపకాయలు రాలిపోయాయని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు జరిగిన నష్టాన్ని పొలాలలో తిరిగి అంచనా వేయాలన్నారు. గతంలో పొలం లేనివారికి నష్టపరిహారం ఇచ్చి, పొలం ఉన్నవారికి డబ్బులు రాకుండా చేశారని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలలో సర్వర్ పని చేయక పోవడం, కొంత రాజకీయ కారణాలవల్ల ఈ క్రాప్‌లో పంట నమోదు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిజమైన రైతులను గుర్తించి నష్టపరిహారం అందే విధంగా చేయాలని కోరారు.

అద్దంకి : తుఫాను ప్రళయంతో అనేక గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి, పొగాకు, శనగ పంటలు సాగు చేసిన రైతులు నష్టపోయారని అన్నారు. ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ మండలంలోని తిమ్మాయపాలెం, కుంకుపాడు, కొటికలపూడి గ్రామాలలో నీట మునిగిన శనగ పంటను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లా డారు. కుంకుపాడు గ్రామంలో నేలకొరిగిన పంటలను, పూర్తిగా నేలకొరిగిన మొక్కజొన్నను పరిశీలించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కర్లపాలెం : అరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాన్ కారణంగా అందని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొవాలని టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ కోరారు. మండలంలోని పాత నదాయపాలెం, నల్లమోతువారి పాలెం శివారు, సమ్మెటవారిపాలెం, పెద్దగొల్లపాలెం గ్రామాలలోని ఆయన నీటమునిగిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా పంట పొలంలో నీరు నిల్వ ఉండటంతో రైతు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వ్యవసాయ అధికారులు ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనా వేసి రైతులకు ఆదుకోవాలని కోరారు.

రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



తడిసిన మిర్చిని పరిశీలిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

ప్రజాశక్తి - పంగులూరు

తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల కష్టాలను అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని అలవలపాడు, తూర్పు తక్కెలపాడు, తూర్పు కొప్పెరపాడు, చందలూరు గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి, వరి, మిరప, పొగాకు, మొక్కజొన్న, పంటలను బుధవారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తుఫాను కారణంగా పంటలు బాగా దెబ్బతిన్నాయని అన్నారు. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టిన రైతాంగం నష్టపోతున్నారని అన్నారు. రైతాంగం నష్టపోకూడదనే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఎఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పొగాకు 1150హెక్టార్లు, మిర్చి 830హెక్టార్లు, శనగ 2650హెక్టార్లు, మొక్కజొన్న 546హెక్టార్లు, మినుము 497 హెక్టార్లు, వరి 90హెక్టార్లలో సాగు చేశారని చెప్పారు. రెండు, మూడు రోజుల్లో ఏ పైరు ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చెప్పారు. సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని అన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అంబేద్కర్ నగర్‌లోని ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ పంపిణి చేశారు. అనంతరం అంబేద్కర్ నగర్ వాస్తవ్యులుకు ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు కచ్చితంగా గవర్నమెంట్ నుండి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. తుఫాను కారణంగా గాయాలైన గ్రామస్తులకు తన సొంత డబ్బులతో ఏ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు పర్చూర్ జెఎస్సి కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్య, మల్ల అంజమ్మ, కోట శీను, కాలీషా, హేమ, చెంగా అనిల్, జంగా విజయ, రామకృష్ణ, రాఘవ పాల్గొన్నారు. పర్చూరు గ్రామం 2వ వార్డు శారద స్కూల్ ప్రాంగణంలో 12బోయ కుటుంబాలకు నిత్యవసర సరుకులు నియోజకవర్గ వైసీపి ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ బుధవారం పంపిణి చేశారు.



నగదు సహాయం అందజేస్తున్న జెసి చామకూరి శ్రీధర్

పునరావాస కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని తిమ్మరాజుపాలెం వద్ద వరద ముంపు కి గురైన ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. నాగులపాలెం పునరావాస బాధితులకు జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, మండల స్పెషల్ ఆఫీసర్ డిఎం అండ్ హెచ్ఒ విజయలక్ష్మి, తహశీల్దారు కె సంధ్యశ్రీ, డిఎస్పి వెంకటేశ్వర్లు, ఆర్ఒ వెంకటరమణ, ఎంపీడీఒ ప్రద్యుమ్నకుమార్, ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి, ఆర్ఐ ప్రేమ్ కుమార్ సమక్షంలో నగదు, సరుకులు పంపిణీ చేశారు.

పంట రక్షణకు ఉపాధి కూలీలు

ప్రజాశక్తి - పంగులూరు

తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు తొలగించేందుకు ఉపాధి కూలీలను ఉపయోగించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్ రాజేష్‌కుమార్ సూచించారు. మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. వర్షపు నీటిని రైతాంగం వీలైనంత తొందరగా బయటికి వెళ్లగొట్టాలని చెప్పారు. ఇందుకోసం ఉపాధి హామీ కూలీలను ఉపయోగించుకోవాలని చెప్పారు. కూలీలకు మస్టర్ వేస్తామని చెప్పారు. రైతాంగం ఆందోళన చెందవద్దని అన్నారు. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, ఏపీఒ సంతోషం, తహశీల్దారు పద్మావతి, ఎంపీడీఒ రామాంజనేయులు, మాజీ సర్పంచి ఎర్రగోపాలరెడ్డి పాల్గొన్నారు.

బీసీ కాలనీలో తిష్ట వేసిన వర్షపు నీరు



ఇళ్లచుట్టూ చేరిన వర్షపు నీళ్లు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొప్పరం గ్రామం బీసీ కాలనీలో ఇండ్ల ముందు వర్షపు నీళ్లు చెరు వులను తలపిస్తు న్నాయి. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు నిలిచాయి. వీధుల వెంట ఉన్న డ్రైనేజీ కాలువలు పూడికతో నిండి ఉండడంతో వర్షపు నీరు ఇండ్ల మధ్యలో నిలిచింది. ఇంటి ముందు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెల కొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు నిల్వతో దోమలు, అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో పరిస్థితిని అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలో 10వ వార్డు ప్యాడిసన్ పేటలో పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. పారిశుధ్యం లోపించిందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నెలకొకసారి వస్తున్నారని ప్రజలు వాపోయారన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - పర్చూరు : మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గం కారంచేడు మండలం ఆఫీస్ నందు స్పెషల్ ఆఫీసర్‌తో వైసిపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పంట నష్టం అంచనాల్లో
అవతవకలు జరిగితే చర్యలు
వ్యవసాయశాఖ అధికారులతో కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ దినేష్‌కుమార్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలను నాగులుప్పలపాడులో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పంటల నష్టం తీవ్రతను రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె జయంతిబాబు, ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని, ఏ ఒక్క రైతునూ మిస్ చేయడానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. అనంతరం నాచుతో నిండుకున్న గుండ్లకమ్మ కాలువలను పరిశీలించారు. కార్యక్రమంలో జెడిఏ శ్రీనివాసరావు, ఏడిఏ రమేష్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి గోపీచంద్, మండల వ్యవసాయాధికారి పి.వెంకట్రావు, తహశీల్దార్ సుజన్ కుమార్ పాల్గొన్నారు.


కలెక్టర్ పంట నష్టం గురించి వివరిస్తున్న రైతుసంఘం నాయకులు


పంటలను పరిశీలిస్తున్న రైతు, కౌలురైతు సంఘాల నేతలు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
రైతు, కౌలు రైతు సంఘాల బృందం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు, కౌలు రైతుసంఘాల నాయకులు జె.జయంతిబాబు, పమిడి వెంకట్రావు, ఎస్‌కె.మాబు డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నాగులుప్పలపాడు, ఉప్పుగుండూరు తదితర గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి, పొగాకు, మినుము తదితర పంటలను బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి పి.వెంకట్రావు, ఉద్యానవన శాఖాధికారి ప్రత్యూష, సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్ హారిక పాల్గొన్నారు.

● అనసూయ సందడి


మార్కాపురం పట్టణంలోని కాలేజ్ రోడ్డులో ఓ షాపింగ్ మాల్‌ను సినీనటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ బుధవారం ప్రారంభించారు. షాపింగ్ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన వేదికపై డ్యాన్స్ చేసి యువతను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.
- ప్రజాశక్తి, మార్కాపురం

అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావితరాలు ముందుకెళ్లాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక హెచ్‌సిఎం జూనియర్ కాలేజీ సెంటర్, హెూటల్ కొలిస్ హెూటల్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

అసమానతలు లేని అభివృద్ధిని సాధించటమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక హెచ్ సి ఎం కళాశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వి. బాలకోటయ్య పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న వ్యకాస నేతలు

నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం
పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి రూ.2500

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'మిచౌంగ్' తుపాన్‌తో నష్ట పోయిన రైతులందరిని ఆదుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులెవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. తుపాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జిల్లా స్పెషల్ ఆఫీసర్ పిఎస్ ప్రద్యుమ్న, ఎస్‌పి మలికా గర్గ్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఏఎస్‌పి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరించారు. తుపాన్‌తో సుమారు పదిహేను వేలకు పైగా హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ఒక్కో కుటుంబానికి రూ.2500 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిపిఒ నారాయణరెడ్డి, డిఆర్‌డిఏ పిడి రవికుమార్, సిపిఒ జాలిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్‌అలీ, పంచాయతీరాజ్ ఎస్ఇ కొండయ్య, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ సత్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోండి
బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కనిగిరి బిసి బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్, ఏబిసిడబ్ల్యుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమాధికారి అంజలను ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ కనిగిరి బిసి బాలుర కాలేజీ హాస్టల్ ను ఆదివారం ఎస్ఎఫ్ఐ బందం పరిశీలించిన క్రమంలో ఆరోజు విద్యార్థులకు ఇవ్వాల్సిన మెనూ అమలు కాలేదన్నారు. గత కొన్ని రోజులుగా ఇదే పద్ధతి కొనసాగుతుందని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ బందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ సమస్యపై సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి వీరాస్వామి పాల్గొన్నారు.


బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అర్జీ ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది
కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తుపానుతో నష్టపోయిన రైతులను ఖచ్చితంగా ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా తెలిపారు. తుపాను ప్రభావంతో అధికంగా దెబ్బతిన్న మూడు మండలంలోని ఎనిమిది ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. కర్లపాలెం మండలం పేరలి, ఎంవి రాజుపాలెం, బుద్ధాం, యాజలి గ్రామాలు, చెరుకుపల్లి మండలంలోని కనగాల గ్రామం, భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామాలలో నీట మునిగిన వరి, మిర్చి పంటలను ఆయన పరిశీలించారు. యాజలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులతో మాట్లాడారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతితో కలిసి కలెక్టర్ రెండు గ్రామాలలో పర్యటించారు. మీడియాతో మాట్లాడారు. బాపట్ల మండలం పేరలి గ్రామం వద్ద మంగళవారం రాత్రి 8 గంటలకు తుపాను తీరం దాటిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రకటించారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సహాయం అందిస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో జి రవీందర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

1,78,220 ఎకరాల్లో పంట నష్టం
వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మిచౌంగ్ తుపాను కారణంగా బాపట్ల జిల్లాలో 168 గ్రామాలకు చెందిన వివిధ పంటలు నీట మునిగి 1,78,220 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. ఇందులో 1,59,425 ఎకరాల్లో వరిపైరుకు నష్టం వాటిల్లగా ఇతర పంటలకు 18,795 ఎకరాల్లో నష్టం జరిగింది. ఎగువ నుంచి భారీగా వరదనీరు దిగువ ప్రాంతాలను ముంచెత్తున్న నేపథ్యంలో మరింతగా పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ప్రధానంగా అమృతలూరు, బాపట్ల, భట్టిప్రోలు, చెరుకుపల్లి, చినగంజాం, చీరాల, కర్లపాలెం, కొల్లూరు, నగరం, నిజాంపట్నం, రేపల్లె, చుండూరు, వేమూరు మండలాల్లో వరి పైరుకు అధికంగా నష్టం వాటిల్లింది. చీరాల మండలంలో మినుము, ఇంకొల్లు మండలంలో శనగకు అధికంగా నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసింది.

విద్యుత్ శాఖకు రూ.87 లక్షల నష్టం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మిచౌంగ్ తుపాన్ కారణంగా విద్యుత్ స్తంభాలు విరిగిపోవటం, ట్రాన్‌ఫార్మర్లు దెబ్బతినటంతో సుమారు రూ.87 లక్షల నష్టం వాటిల్లినట్లు ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కెవిజి సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో ముందుగా తీర ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లు, తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో ఉన్న సబ్-స్టేషన్‌లను గుర్తించి విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా కోసం ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. ఇందుకు సుమారు 3000 మంది విద్యుత్ సిబ్బంది, కార్మికులతో 64 బృందాలుగా ఏర్పడి తీరప్రాంత సబ్ స్టేషన్‌లకు పంపించామన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవటంతో తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరించామన్నారు. సుమారు 758 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించామని, 67 విద్యుత్ ఉపకరణాలు దెబ్బతిన్నట్లు తెలిపారు.


నారాయణరావుకు వీడ్కోలు పలుకుతున్న జిజిహెచ్ వైద్యులు

హెచ్‌ఒడి నారాయణరావుకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి, జిజిహెచ్‌లో వైద్య సేవల కోసం నిరంతరం కృషి చేసిన ఆర్థోపెడిక్ హెచ్‌ఒడి నారాయణరావు సేవలని ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ కొనియాడారు. ఆర్థోపెడిక్ హెచ్‌ఒడి బదిలీపై గుంటూరు జిజిహెచ్ కు వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. వైస్ ప్రిన్సిపాల్‌గా పిజి సీట్లు రావడానికి, ఇన్స్పెక్షన్ సమయంలో నారాయణరావు కృషి వుందని డాక్టర్ బాలాజీ నాయక్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ తిరుమలరావు అన్నారు.

ఆదర్శనీయులు అంబేద్కర్

డాక్టర్ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ అన్నారు. జిజిహెచ్ ఆవరణలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీనాయక్, సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ తిరుమలరావు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ నామినేని కిరణ్, సిబ్బంది రమణ నాయక్, రాజు, ప్రదీప్‌కుమార్, ప్రసాద్, సుబ్బారావు, మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి
అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీ కార్మికులకు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎస్ డి హుస్సేన్, యూనియన్ జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ యూనియన్ నాయకులు అరుణ, రాజేశ్వరి పాల్గొన్నారు.


అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీలు